తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ
- మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు
- పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

సిద్దిపేటలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట, అక్టోబర్ 12 : ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో ఉండడం మన అదృష్టమని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. సిద్దిపేటలోని భరత్‌నగర్ శ్రీవాణి హైస్కూల్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు ఆమె హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో మాత్రమే తొమ్మిదిరోజులపాటు పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దిపేట కమాన్ : వివేకానంద పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 12 : పట్టణంలోని పలు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. భారత్‌నగర్‌లోని వివేకానంద విద్యాలయం, నేతాజీ తదితర పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆడి పాడారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ యాళ్ల భాస్కర్‌రెడ్డి, కరస్పాండెంట్ లిఖిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

దొంగల రాజిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

నారాయణరావుపేట, అక్టోబర్ 12 : నారాయణరావుపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దొంగల రాజిరెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్‌కుమార్, రెడ్డి జేఏసీ నాయకులు బాపురెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పేద విద్యార్థులకు అభినందన

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 12 : నర్సింగ్ కళాశాలలో ప్రతిభతో ఫ్రీ సీటు సాధించిన విద్యార్థినులను న్యూ జనరేషన్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ గురువారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు చెందిన లహరి, అనూష, శ్రీవిద్య తమ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశారన్నారు. కష్టపడి చదవి నర్సింగ్ కోర్సుల్లో ఫ్రీ సీటు సాధించిడం సంతోషంగా ఉందన్నారు. వీరిని అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లా యోగాసన ఎంపికలు

యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 12 : సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా యోగాసన పోటీలు పట్టణంలోని టీటీడీ భవన్‌లో నిర్వహించారు. పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14,17 విభాగాల్లో బాల బాలికలకు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 40 మంది క్రీడాకారులను ప్రాబబుల్స్‌గా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరికి ప్రత్యేక కోచింగ్ ఇవ్వనున్నారు. రాష్ట్రస్థాయి పోటీలు సిద్దిపేటలో అక్టోబర్ 28,29,30 తేదీల్లో ఉంటాయని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యధిక స్థాయిలో మెడల్స్ సాధించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తోట సతీశ్, వెంకటస్వామి, ఉప్పలయ్య రాధిక, రజిని విజయ్, స్వప్న, నర్సింహులు, విజయ్ పాల్గొన్నారు.

నేడు జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్

సిద్దిపేట, అక్టోబర్ 12 : సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నేడు శుక్రవారం సిద్దిపేటలోని జయశంకర్ స్టేడియం గ్రౌండ్‌లో అండర్-14,16,18,20 బాల బాలికలకు 400, 800, 1500, 2000 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, హై జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, అంశాల్లో సెలక్షన్స్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్ కర్రోల్ల వెంకటస్వామిగౌడ్ తెలిపారు. ప్రతిభ చూపించిన వారు ఈ నెల 26, 27 తేదీల్లో సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తి గల వారు పదో తరగతి మెమో, తహసీల్దార్ ద్వారా పొందిన పుట్టిన ధ్రువపత్రం తీసుకుని రావాలన్నారు. పూర్తి వివరాలకు 9704661898, 9704061543 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అలరి

ALLARI

చెప్పుకోండి

1. 'భువన విజయం' ఎవరి ఆస్థానం?
2. సౌరవ్యవస్థలో ఆస్టరాయిడ్లు ఏయే గ్రహాల మధ్య ఉన్నాయి?
3. ఇత్తడి.. ఏయే లోహాల సమ్మేళనం?

పూరించండి

_at _lbow

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

ఎవర్టైమ్

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everybody

Ex : Body

సెల్ఫ్ కేర్

కళ్లకు రెప్పలు ఉన్నట్టే.. పనికి విశ్రాంతి ఉండాలి.

• రవీంద్రనాథ్ ఠాగూర్

జవాబులు : 1. క్రిస్టోఫర్ కొలంబస్, 2. బృహస్పతి – శుక్రుడు, 3. రాగి, జింక్. పూరించండి : EAT, ELBOW

చిన్నచూపు

కథ

ధర్మారం గ్రామంలో ఈశ్వరప్ప అనే పెద్ద రైతు ఉండేవాడు. తన భూమిలో మంచి దిగుబడిని ఇచ్చే పంటను పండించేవాడు. గ్రామంలో తెలివైన రైతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. దాంతో అతనిలో గర్వం పెరిగిపోయింది. తనకంటే ఎక్కువ దిగుబడి సాధించడం ఎవరితరమూ కాదని ప్రగల్భాలు పలికేవాడు. మిగతా రైతులను చిన్నచూపు చూసేవాడు. అంతేకాదు, తోటి రైతులు ఎవరైనా సహాయం కోసం తన దగ్గరికి వస్తే.. వారిని సూటిపోటి మాటలతో బాధించేవాడు. అంతేకాకుండా చెరువు నుంచి వచ్చే నీటిని ఇతరుల పొలాల్లోకి వెళ్లకుండా చేసేవాడు. ఇలా ఉండగా.. ఈశ్వరప్ప ఒకరోజు అర్ధరాత్రి తన పొలం దగ్గర కాపలా ఉన్నాడు. ఆ సమయంలో అతణ్ని ఓ తాచుపాము కాటేసింది. కాసేపట్లోనే నోటి నుంచి నురుగలు కక్కుకుంటూ కిందపడిపోయాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పక్కపొలం రైతు జరిగినదంతా గమనించాడు. కేకవేసి ఇంకొంతమంది రైతులను పిలిచాడు. అంతా కలిసి హుటాహుటిన ఈశ్వరప్పను దగ్గర్లోని దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. సరైన సమయంలో తీసుకొచ్చారనీ, ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. స్పృహలోకి వచ్చిన ఈశ్వరప్ప.. తనను కాపాడిన రైతులకు కృతజ్ఞతలు చెప్పాడు. ''మీరు చిన్నరైతులని మిమ్మల్ని ఈసడించుకున్నాను. అవేవీ మనసులో పెట్టుకోకుండా నాకు ప్రాణభిక్ష పెట్టారు. ఈ మేలు ఎప్పటికీ మరువలేను!'' అంటూ వారికి చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి నుంచి ఈశ్వరప్ప ఊరివాళ్లందరితో కలిసి మెలిసి ఉండసాగాడు. వ్యవసాయంలో రైతులకు తగిన సలహాలు ఇవ్వసాగాడు.

నీతి: ఎంత గొప్పవారు అయినా.. గర్వం పనికిరాదు.

• యాడవరం చంద్రకాంత్ గౌడ్



జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

టైమ్ టైమ్

Hot cross buns!
Hot cross buns!
One a penny,
two a penny.
Hot cross buns!
If you have no
daughters,
Give them to
your sons!
One a penny,
two a penny.
Hot cross buns!

వి.టెక్ స్కూల్ కె. అతిరథ్, జన్గాం.

టంగ్ ట్విస్టర్స్

Cooks cook cupcakes quickly.